{(10 రోజుల వరకు ప్రతీరోజు (మంత్రం లేకుండగ) పై విధంగా హోమం చేయమని యజమాని సూతికా గృహపాలకులకు చెప్పవలెను.)}

----- * కారికాః *-----

- **పుత్రే జాతే పితుస్స్నానం సచేలం తు విధీయతే।**

  యావన్న చ్ఛిద్యతే నాళం తావన్నాప్నోతి సూతకమ్।

- **ఛిన్నే నాళే తతః పశ్చాత్సూ తకంతు విధీయతే।।**

తా।। {పుత్రజననము కాగానే తండ్రి కట్టుబట్టలతో స్నానము చేయవలెను. బొడ్డు కోసిన తరువాత గాని జాతాశౌచము కలుగదు.}

- **ఏకాదశే ప్రతిష్ఠాప్య జాతకాగ్నిం యథావిధి।**

  ప్రాణాయామేన చాగూర్య పశ్చాజ్జాతాభి మర్శనమ్।।

తా।। {పదకండవ రోజున విధిప్రకారంగ అగ్నిప్రతిష్ఠాపన చేసి (జాతకర్మను), జాతంవాథ్స ప్రేణాభిమృశ్య అను తంత్రమును చేయవచ్చును}

➢ **సూ।। నక్షత్రనామ చ నిర్దిశతి, తద్రహస్యం భవతి।।**

(రహస్యమైన నక్షత్ర నామములను చెప్పుచున్నాడు.)

రో, రే, మ, మృ, జ్యే, చిషు, వృద్ధిరాదౌ ప్రోష్ఠేన వాఽన్త్య శ్రవ శా - శ్వయుక్షు।

నామ్నీహ శేషే కపర స్స్వరోఽన్త్య స్స్వాప్యో రదీర్ఘ స్స్వవిసర్గ ఇష్టః ।।

తా।। {నక్షత్ర నామమనగ జన్మ నక్షత్రమునకు వ్యాకరణ ప్రత్యయమును చేర్చగ సంభవించే రూపము. ఇచట వృద్ధి అనే ఆదేశము రోహిణి, రేవతి, మఘ, జ్యేష్ఠ, చిత్ర అనే నక్షత్ర శబ్దములకు కలుగుతుంది. (వృద్ధి అనగ ఆ కార, ఐ కార,

ఔ కారములు. **వృద్ధిరాదైచ్** అని వ్యాకరణ సూత్రము) ప్రోష్ఠపద శబ్దమునకు వృద్ధిలేదు. చివరిదైన అపభరణి, శ్రవణ, శతభిషక్, అశ్వయుక్ పదములకు వృద్ధి వికల్పముగా ఉండును. అంటే రెండు రూపములు ఉంటాయి. స్వాతీ, పునర్వసూ పదములకు చివరన దీర్ఘము ఉండదు, విసర్గ కలుగుతుంది. మిగిలిన నక్షత్ర శబ్దమునకు క(ప్) అనే ప్రత్యయము వల్ల చివరన క కారము కలుగుతుంది.

ఈ విధముగ వ్యాకరణ ప్రక్రియ వల్ల కలిగే నక్షత్ర నామశబ్దములను నిరూపిస్తున్నారు. ఈ క్రింది పట్టిక ద్వారా పై వియములు మనకు స్పష్టమవుతున్నాయి. శ్రౌత ఇష్టులలో సూక్తవాక మంత్రములలోనూ, కర్మాంగమైన నమస్కారములలోనూ, తన నక్షత్ర నామమునే నెమ్మదిగ ఉచ్చరించడం ఆచారము.)}

1	అశ్విని -	ఆశ్వయుక్, ఆశ్వయుజః	15	స్వాతి	స్వాతిః
2	భరణి -	అపభరణః, ఆపభరణః	16	విశాఖ -	విశాఖః
3	కృత్తిక	కృత్తికః	17	అనూరాధ	అనూరాధః
4	రోహిణి -	రౌహిణః	18	జ్యేష్ఠ -	జ్యేష్ఠః
5	మృగశిర	మార్గశీర్షః	19	మూల	మూలకః
6	ఆర్ద్ర -	ఆర్ద్రకః	20	పూర్వాషాఢ -	పూర్వాషాఢః

7	పునర్వసు	పునర్వసుః	21	ఉత్తరాషాఢ	ఉత్తరాషాఢః
8	పుష్యమి -	తిష్యః	22	శ్రవణం -	శ్రవణః, శ్రావణః
9	ఆశ్లేష	ఆశ్రేషః	23	ధనిష్ఠ -	శ్రవిష్ఠః, ధనిష్ఠః
10	మఖ -	మాఘః	24	శతభిషం -	శతభిషక్,శాతభిషజః
11	పుబ్బ	పూర్వఫల్గునః	25	పూర్వాభాద్ర	పూర్వప్రోష్ఠపదః
12	ఉత్తర -	ఉత్తర ఫల్గునః	26	ఉత్తరాభాద్ర -	ఉత్తర ప్రోష్ఠపదః
13	హస్త	హస్తః	27	రేవతి -	రైవతః
14	చిత్త -	చైత్రః			

{పై ప్రకారము సౌలభ్యము కొరకు నక్షత్రనామాలను అశ్విని మొదలు రేవతి వరకు పట్టిక ఇచ్చాము. పై శ్లోకమునకు భావము ఇదే.

➤ **(సర్వేషాం నక్షత్ర నామ్నాం ప్రథమయా నిర్దేశః। సూక్తవాకే జాతకర్మణి పునః సంబుద్ధ్య। దశమీకృతంచ। సూక్తవాకాన్న ప్రాసనాదభి వాదనాదిషు నిత్యం రహస్యమేవ భవతి)।।**

సమస్త నక్షత్రములకును ప్రథమావిభక్తి చూపబడినది. జాతకర్మ నామకరణములలోని సూక్తవాకములకు మాత్రము సంబోధన చేతనే ఉపయోగము. సూక్తవాకములయందును, అన్నప్రాశన యందును, కర్మాంగమైన సంస్కారమందును, తన నక్షత్రనామమును రహస్యంగా ఉంచవలెను. ఇటుల పెద్దల ఆచారమున కలదు.}

○ **జాతకే నామకే చైవ అన్నప్రాశన చౌలయోః।**

ఉపాయనే వివాహే చ పత్నీ పుత్రశ్చ దక్షిణే।।

తా।। {   }

- సంస్కార్యః పురుషోవాపి స్త్రీవా దక్షిణతో భవత్।

సంస్కారకస్తు సర్వత్ర తిష్ఠేదుత్తరత స్సదా।।

తా।। {   }

- కన్యాపుత్ర వివాహే చ గోదానే వ్రతబన్ధనే।

ఆశీర్వాదాభిషేకేచ పత్నీతూత్తరతో భవేత్।।

తా।। {   }

5. నామ కరణమ్

- సూ।। దశమ్యా ముత్థితాయాగ్ స్నాతాయాం పుత్రస్య నామదధాతి। పితామాతేతి।।

గణపతి పూజాం కృత్వా।। పుణ్యాహం వాచయిత్వా।। నూతన వస్త్రాణి ధృత్వా, ఆచమ్య।। సభాయై నమః।।

{(శిశువు జన్మించి పది రోజులయిన తరువాత, పదకొండవ రోజున తల్లికి పురిటి శుద్ధి అయినపుడు, తానుకూడ స్నానాది నిత్యకర్మలు, పూర్తి చేసుకుని నూతనవస్త్రాలను ధరించి ఆచమనం చేసి, ఆచార్యుడు గణపతి పూజ, పుణ్యాహవాచనములు చెయ్యాలి. ఆ పైన, శిశువునకు పేరు పెట్టవలెను.)}

ఆచమ్య ......------ ప్రీత్యర్థం మద్ధర్మపత్న్యాం ..... నక్షత్ర జాతస్య మమ కుమారస్య ఆయుర్వర్చో యశోఽభివృద్ధి ద్వారా సకల సత్పురుషమధ్యే సద్వ్యవహారార్థం నామ ధాస్యావహే ।। ఇతి మాతా పితరౌ సంకల్ప్య।।**ఉత్తరో వరః।।**

- **సూ।। తండుల పూర్ణపాత్రే మాసనామ నక్షత్రనామ వ్యావహారిక నామాని చ లిఖిత్వా ।।**

{(పెద్ద పళ్ళెము నిండా, బియ్యము పోసి, తన కుడి తొడమీద పెట్టుకొని బంగారు తీగ, ఉంగరము లేక కడ్డీతో దక్షిణము నుండి ఉత్తరముగా రెండు గీతలు గీయవలెను. మొదటి గడిలో శిశువు పుట్టిన మాసము పేరును, రెండవ గడిలో శిశువు నక్షత్రము, మూడవ గడిలో శిశువుకు పెట్టదలచిన పేరును వ్రాయాలి.)}

- **కృష్ణోఽనంతోఽచ్యుత శ్చక్రీ వైకుంఠోఽథ జనార్దనః।**
  ఉపేంద్రో యజ్ఞ పురుషో వాసుదేవ స్తథా హరిః।।
  యోగీశః పుండరీకాక్షో మాస నామా న్యనుక్రమాత్।।

<u>నామకరణమున మాసనామముల పట్టిక</u>

మాస నామం	పురుష నామం	స్త్రీ నామం
1) చైత్రము	కృష్ణః	భూమిః
2) వైశాఖము	అనంతః	కళ్యాణీ
3) జ్యేష్ఠము	అచ్యుతః	సత్యభామా

4) ఆషాఢము	చక్రీ	పుణ్యవతీ
5) శ్రావణము	వైకుంఠః	రూపవతీ
6) భాద్రపదము	జనార్దనః	ఇందుమతీ
7) ఆశ్వయుజము	ఉపేంద్రః	చంద్రావతీ
8) కార్తీకము	యజ్ఞపురుషః	లక్ష్మీ
9) మార్గశిరము	వాసుదేవః	వాగ్దేవీ
10) పుష్యము	హరిః	పద్మావతీ
11) మాఘము	యోగీశః	శ్రీదేవీ
12) ఫాల్గుణము	పుండరీకాక్షః	సావిత్రీ

{(పై ప్రకారముగా నామకరణమందు మాసనామము వ్రాయవలెను. నక్షత్రనామ పట్టిక జాతకర్మయందీయబడినది. వ్రాయు విధానము క్రింద చూడుడు.)}

లేఖనాదిః - (వ్రాసే విధానము)

- **మాసనామ్నా శ్రీ (కృష్ణ) నామాసి శ్రీ ॥**
- **నక్షత్రనామ్నా శ్రీ (రౌహిణ) నామాసి శ్రీ ॥**
- **వ్యవహారనామ్నా శ్రీ (శ్రీనివాస) నామాసి శ్రీ ॥**

{(ఈ ప్రకారముగా మొదట, చివరనా, శ్రీకారము వ్రాయాలి. ఇలా మూడు గడులలో మూడు తమలపాకులనుంచి వాటిపైన, నామత్రయ దేవతలను ఆవాహన చేయవలెను.)}

- **(శ్రీకృష్ణ) మావాహయామి స్థాపయామి పూజయామి ॥**
- **(రౌహిణ) మావాహయామి స్థాపయామి పూజయామి ॥**

✦ (శ్రీనివాస) మావాహయామి స్థాపయామి పూజయామి ।।

నామత్రయాధిష్ఠాన దేవతాభ్యో నమః। ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కుర్యాత్ ।। క్షీరం నివేదయామి।।

- **మాతాపితరౌ తత్తదుపర్యక్షతాన్ శిశో శ్శిరసి నిక్షిప్య।।**

{(మొదట మాసనామమును పూజించిన అక్షతలను తల్లిదండ్రులు, పురోహితుడు తీసుకొని **దీర్ఘాయుష్మాన్భవ** అని తండ్రి, **శతాయుష్మాన్భవ** అని తల్లి, **వర్ధస్వ** అని పురోహితుడూ అక్షతలను శిశువు శిరసున వేసి, ఆశీర్వదించవలెను. ఇదే విధంగా, 2వ గడిలో నక్షత్రమును పూజించిన అక్షతలనూ, 3వ గడిలో వ్యావహారిక నామదేవతను పూజించిన అక్షతలనూ తీసుకొని ఆశీర్వదించాలి.) (పురోహితుడిచేతనూ, పెద్దలచేతనూ ఆశీస్సులు ఇప్పించే పద్ధతి కలదు.)}

✦ **మాసనామ్నా (శ్రీకృష్ణ) నామ ధృత్వా దీర్ఘాయుష్మాన్ భవ। శతాయుర్భవ। వర్ధస్వ।।**

✦ **నక్షత్రనామ్నా (రోహిణ) నామ ధృత్వా దీర్ఘాయుష్మాన్ భవ। శతాయుర్భవ। వర్ధస్వ।।**

✦ **వ్యావహారికనామ్నా (శ్రీనివాస) నామధృత్వా దీర్ఘాయుష్మాన్భవ। శతాయుర్భవ। వర్ధస్వ।।** పత్నీం యథాస్థాన ముపవేశ్య।।

నామకరణ ముహూర్త స్సుముహూర్తోఽస్తు।।

➢ **సూ।। ప్రవాసా దేత్య పుత్రస్యోత్తరాభ్యా మభిమంత్రణం ।।**

⇨ అఙ్గాదఙ్గాత్సంభవసి హృదయా దధిజాయసే। వేదో పై పుత్ర నామాసి సజీవ శరద శ్శతమ్।।

⇨ అశ్మాభవ పరశుర్భవ హిరణ్య మస్తృతం భవ। పశూనాం త్వాహింకారేణాభి జిఘ్రామి (.........) శర్మన్।।

➢ సూ।। తాభ్యామేవ మూర్ధన్యవ ఘ్రాణమ్।।

{(మరల ఆ మంత్రములతో శిశువు శిరస్సును వాసన చూడవలెను)}

⇨ అఙ్గాదఙ్గాత్సంభవసి హృదయా దధిజాయసే। వేదో పై పుత్ర నామాసి సజీవ శరద శ్శతమ్।।

⇨ అశ్మాభవ పరశుర్భవ హిరణ్య మస్తృతం భవ। పశూనాం త్వాహింకారేణాభి జిఘ్రామి (.........) శర్మన్।।

➢ సూ।। దక్షిణే కర్ణ ఉత్తరాన్ మంత్రాన్ జపేత్।।

{(తండ్రి) శిశువు కుడిచెవిలో ఈ కింది మంత్రములను చెప్పవలెను)}

⇨ అగ్ని రాయుష్మాన్థ్స వనస్పతిభి రాయుష్మాన్తేన త్వాఽఽయుషాఽఽయుష్మన్త జ్కరోమి। సోమ ఆయుష్మాన్థ్స ఓషధీభి రాయుష్మాన్తేన త్వాఽఽయుషాఽఽయుష్మన్త జ్కరోమి।।

⇨ **యజ్ఞ ఆయుష్మాన్థ్స దక్షిణాభి రాయుష్మాన్తేన త్వాఽఽయుషాఽఽయుష్మన్త ఙ్కరోమి। బ్రహ్మాయుష్మ త్తద్బ్రాహ్మణై రాయుష్మ త్తేన త్వాఽఽయుషాఽఽయుష్మన్త ఙ్కరోమి।।**

⇨ **దేవా ఆయుష్మన్త స్తేమృతేనాఽఽయుష్మ స్తేన త్వాఽఽయుషాఽఽయుష్మన్త ఙ్కరోమి। పితర ఆయుష్మన్త స్తే స్వధయాఽఽయుష్మన్త స్తేన త్వాఽఽయుషాఽఽయుష్మన్త ఙ్కరోమి।।**

✦ నివేదిత క్షీరమ్ ప్రాశయేత్।।

⇨ **ఘృతం నిప్పిబ త్యాయుర్వై ఘృత మమృతఀ హిరణ్య మమృతా దేవాయు ర్నిష్పిబతి।।**

{(పాలు త్రాగించిన తరువాత శిశువుకు నల్లమొలత్రాడు శిశువుకు కట్టుట ఆచారము, ఈ కింది మంత్రములతో ఆశీర్వచనం)}

⇨ **శతమానమ్భవతి శతాయుః పురుష శ్శతేన్ద్రియ ఆయుష్యేవేన్ద్రియే ప్రతితిష్ఠతి।।**

ఆభ్యుదయకమ్ -

ఆచమ్య . . . ప్రాణానాయమ్య . . . . పరమేశ్వర ప్రీత్యర్థం, నామకరణాంగత్వేన ఆభ్యుదయకం కరిష్యే।।

ఆభ్యుదయికం బ్రాహ్మణ భోజన ఆసనాచ్ఛాదన ప్రత్యామ్నాయం యథాశక్తి హిరణ్యం తుభ్యమహం సంప్రదదే నమమ॥

{పైవాక్యము చెప్పి ఫలతామ్బూలసహిత దక్షిణలను బ్రాహ్మణులకు ఇవ్వవలెను)}

6. కర్మణః పుణ్యాహవాచనమ్

ఆచమ్య . . . . . ఏవం గుణ విశేషణ విశిష్టాయామస్యాం శుభతిథౌ, ... అంగత్వేన, కర్మణః పుణ్యాహం వాచయిష్యే ॥

సోదకం కలశం తండుల దక్షిణ తాంబూలయుక్త పాత్రేణాపిధాయ, ఓషధీషు ప్రతిష్ఠాప్య బ్రాహ్మణాన్ ప్రార్థయేత్॥

యజమానః - - ఓం కర్మణః పుణ్యాహం భవంతో బ్రువంతు॥

బ్రాహ్మణాః - - ఓం పుణ్యాహం కర్మణేఽస్తు॥ (ఏవంత్రిః)।

. ఓం యత్పుణ్యం నక్షత్రం = పుణ్యాహ ఏవ కురుతే॥

యజమానః - - ఓం కర్మణే (శ్రీనివాస) శర్మణే స్వస్తి భవంతోబ్రువంతు॥

{శ్రీనివాస శర్మణే బదులు శిశువు పేరును ఉచ్చరించవలెను}

బ్రాహ్మణాః - - ఓగ్ స్వస్తి (శ్రీనివాస) శర్మణేఽస్తు। ఏవంత్రిః।

{ఇట్లు మూడుమార్లు చెప్పవలెను}

⇨ **ఓం స్వస్తిన ఇన్ద్రో వృద్ధశ్రవాః . . . . . . బృహస్పతిర్దధాతు॥**

యజమానః - - ఓం కర్మణ ఋద్ధిం భవంతో బ్రువంతు॥

బ్రాహ్మణాః - - ఓం కర్మ ఋధ్యతామ్॥ (ఏవంత్రిః)॥

⇨ **ఋధ్యాస్మ హవ్యైర్నమసో పసద్య ..... ప్రతితిష్ఠతి**

యజమానః - - ఋద్ధిం భవంతో బ్రువంతు ।।

బ్రాహ్మణాః - - ఋధ్యతామృద్ధిస్సమృద్ధిః।। **ముఖసమం కలశముద్ధరేత్।।**

కర్మణః పుణ్యాహ సమృద్ధిరస్తు। వర్షశత సమ్పూర్ణమస్తు। గోత్రాభివృద్ధిరస్తు। శాన్తిః పుష్టిస్తుష్టిశ్చాస్తు। శుభగ్ం శుభమస్తు। ఇష్టసమ్పదస్తు। భగవాన్ వాస్తోష్పతిః ప్రీయతామ్।(ఇత్యుదకం నిక్షిప్య)।।

అథ మార్జనమ్ ---

⇨ **ఆపోహిష్ఠామ .... జనయథాచనః।।**

⇨ **యేన దేవాః .... మోర్జయన్త్వా పునాతు।।**

<u>**దిఙ్మార్జనమ్**</u>

⇨ **ప్రాచ్యాన్దిశి దేవాః .... యజ్ఞపతిర్మార్జయన్తామ్।।**

ఏతేభ్యో ... బ్రాహ్మణేభ్యో నానా గోత్రేభ్యో నానానామభ్య శ్రీ లక్ష్మీ నారాయణోమా మహేశ్వరాదిత్యాది నవగ్రహస్వరూపేభ్యః కర్మణః పుణ్యాహవాచన మన్త్రజప దక్షిణాం మానసోత్సాహపరిమిత హిరణ్యం తుభ్యమహం సమ్ప్రదదే న మమ।।

। శుభగ్ం శుభం ।

7. స్త్రీ నామకరణమ్

(స్త్రీ శిశువుకు పేరు పెట్టు విధము)

ఆచమ్య . . . ప్రీత్యర్థం రౌహిణీ నక్షత్ర జాతాయాః కుమార్యాః సద్వ్యవహారార్థం నామధాస్యావహే।। ఇతి మాతాపితరౌ సంకల్ప్య।।

లేఖనాదిః -

- **సూ।। తండుల పూర్ణపాత్రే మాసనామ నక్షత్రనామ వ్యావహారిక నామాని చ లిఖిత్వా।।**

స్త్రియాస్తు మాసనామ శ్లోకాః

- **మార్గశీర్షేచ వాగ్దేవీ పుష్యే పద్మావతీ తథా ।**
  శ్రీదేవీ చాపి సావిత్రీ భూమిః కళ్యాణికా తథా ।।
- **సత్యభామా పుణ్యవతీ రూపవతీందుమత్యపి।**
  చంద్రావతీ చ లక్ష్మీచ స్త్రీ నామకరణేషు చ।।

(పై మాసనామములను మార్గశిరము మొదలుకొని లెక్కచూడవలెను.)

- **శ్రీ మాసనామ్నా (కళ్యాణి) నామ్న్యసి శ్రీ।।**
- **శ్రీ నక్షత్రనామ్నా (రౌహిణీ) నామ్న్యసి శ్రీ।।**
- 3) **శ్రీ వ్యావహారిక నామ్న్యా (భారతీ) నామ్న్యసి శ్రీ।। ఇతి లిఖిత్వా।।**
- (కళ్యాణీ) మావాహయామి।।
- (రౌహిణీ) మావాహయామి।।
- (భారతీ) మావాహయామి।।

ధ్యానావాహనాది షోడశోపచారై రభ్యర్చ్య।। క్షీరం నివేదయామి।।

{(ఈ క్రింది వాక్యముల చేత పూజ చేసిన అక్షతలు శిశువు తల్లిదండ్రులు తీసుకొని, **దీర్ఘాయుష్మతీ భవ** అని తండ్రి, **శతాయుష్మతీ భవ అని** తల్లి, **వర్ధస్వ అని** పురోహితుడు అక్షతలు శిశువు శిరసున వేయాలి. నివేదన చేసిన పాలను ఈ క్రింది మంత్రముచే తాగించాలి.)}

- **మాసనామ్న్యా (కళ్యాణీ) నామధృత్వా। దీర్ఘాయుష్మతీ భవ। శతాయుష్మతీ భవ। వర్ధస్వ।।**
- **నక్షత్రనామ్నా (రోహిణీ) నామధృత్వా। దీర్ఘాయుష్మతీ భవ। శతాయుష్మతీ భవ। వర్ధస్వ।।**
- **వ్యావహారికనామ్నా (భారతీ) నామధృత్వా। దీర్ఘాయుష్మతీ భవ। శతాయుష్మతీ భవ। వర్ధస్వ।।**

ఇతి మాతాపితరౌ తత్తదుపర్యక్షతాన్ఛిశోశ్శిరసి నిక్షిప్య।।

- **ఘృతం నిష్పిబ త్యాయుర్వై ఘృత మమృతꣳ హిరణ్య మమృతా దేవాయు ర్నిష్పిబతి।।**

<u>**కుమార్యా అభిమంత్రణమ్**</u>

- **సూ।। కుమారీం ఉత్తరేణ యజుషాఽభిమంత్రయతే।। (ఇతి కుమారీం అభిమంత్ర్య)।।**
- **సర్వస్మా దాత్మన స్సమ్భూతాసి సాజీవ శరదశ్శతమ్।।**

పత్నీం యథాస్థాన ముపవిశ్య। నామకరణ ముహూర్త స్సుముహూర్తోఽస్తు।। నామకరణాంగత్వేన ఆభ్యుదయక కర్మణః పుణ్యాహవాచనం చ కుర్యాత్।।.

----- * కారికాః *-----

- **నామాఽఽది నాందీకరణం పుణ్యాహం ద్విజభోజనమ్।**

  రక్షాబంధన మన్నాది చౌలాద్యంకుర మేవచ।।

(నామకరణము మొదలుగా ఆభ్యుదయికము, పుణ్యాహవాచన, బ్రాహ్మణ భోజన సంతర్పణము చేయవలెను. అన్నప్రాశనము మొదలుకొని రక్షాబంధనమున్ను చౌలము మొదలుకొని అంకురార్పణము పుట్టబడినవి.)

- **పుణ్యాహవాచనే నామ్ని మధ్యమే స్వస్తివాచనే।**

  సూక్తాబాలకనామాస్మై స్వస్తీత్యన్య త్సమం భవేత్।।

(నామకరణములోనూ, కర్మణః పుణ్యాహములో వచ్చే మధ్యదైన స్వస్తివాచనమందు మాత్రము బాలుని నామము పూర్తిగా చెప్పవలెను. మిగిలిన కర్మలలో పేరు చెప్పనక్కరలేదు.)

పేరు పెట్టే విధానము -

- **సూ।। ద్వ్యక్షరం చతురక్షరం వా నామ పూర్వ మాఖ్యాతోత్తరం దీర్ఘాభినిష్ఠానాంతం ఘోషవ దాద్యన్తరన్తస్థమ్।। అపివా।।**

(రెండు గానీ నాలుగు గానీ సరిసంఖ్య అక్షరములుండేట్లుగా మగపిల్లల పేరు పెట్టాలి.)

- **సూ।। యస్మిన్ స్విత్యుపసర్గ స్స్యా త్తద్ధి ప్రతిష్ఠితమితిహి బ్రాహ్మణమ్।।)**

(సు అనే ఉపసర్గ అక్షరముతో మొదలయ్యే నామములు అనగా సుదర్శనుడు, సుజాతుడు మంచివని వేదవాక్యము. లేక దేవతల లేక ఋషుల పేర్లను పెట్టవచ్చు, లేక తాత తండ్రుల పేర్లను కూడ ఉపయోగించుట ఆచారమున్నది.)

- **సూ।। అయుజాక్షరం కుమార్యాః।। విషమాక్షరం కుమార్యా నామ గృష్ణోతి।।**

స్త్రీలకు బేసి అక్షరములతో నామకరణము చేయవలెను. **శ్రీః। గౌః। భారతీ। పార్వతీ।** మొదలైనవి.

।।నామకరణం సమాప్తమ్।।

8. అన్న ప్రాశనమ్

- **సూ।। జన్మనోధి షష్ఠేమాసి బ్రాహ్మణాన్ భోజయిత్వా, ఆశిషో వాచయిత్వా।।**

ఆచమ్య . . . ------ ప్రీత్యర్థం మమ కుమారస్య ఆయుష్యాభివృద్ధ్యర్థం ఇమం (శ్రీనివాస) శర్మాణం కుమారం అన్న ప్రాశనేన కర్మణాసగ్గ్ స్కరిష్యే।।

అన్నప్రాశనాంగత్వేన ఆభ్యుదయకం కర్మ కరిష్యే। ఆభ్యుదయక బ్రాహ్మణభోజన ఆసనాచ్ఛాదన ప్రత్యామ్నాయ యథాశక్తి హిరణ్యం తుభ్యమహం సంప్రదదే నమమ।। తదంగ కర్మణః పుణ్యాహం కుర్యాత్।।